

2లో

## కేదారేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే దంపతులు


# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

అక్టోబర్ : 14 శనివారం సంపుటి : 27 సంచిక : 226


# జిల్లాలో కాకరేపుతున్న బాలినేని వ్యవహారం

### - మంత్రులనూ తప్పు పట్టిన ఎమ్మెల్యే సుధాకర్ బాబు



అగ్ని న్యూస్,ఒంగోలు: చీమకుర్తిలో జరిగిన జిల్లా స్థాయి సభకు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి గైర్హాజరు, ఆ విషయమై సభలోనే ఎస్ఎన్పాడు ఎమ్మెల్యే టీజేఆర్.సుధాకర్బాబు వ్యాఖ్యానాలు చేయటం ఇప్పుడు రాజకీయంగా దుమారం రేపింది. ఈ వ్యవహారం అటు అధికారుల్లో ఇటు వైసీపీ నాయకుల్లో దుమారానికి కారణ మైంది. జగనన్న గృహప్రవేశాల పేరిట రాష్ట్రప్రభుత్వం గురువారం ప్రతి జిల్లాలో ఒక అధికారిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని యంత్రాంగం చీమకుర్తిలో ఏర్పాటు చేసింది. ఇన్చార్జి మంత్రి నాగార్జున, జిల్లా మంత్రి సురేష్తో పాటు జడ్పీ చైర్పర్సన్ వెంకాయమ్మ, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎస్ఎన్పాడు ఎమ్మెల్యే సుధాకర్బాబు, మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్రెడ్డి హాజరయ్యారు.జిల్లాలోని ఇతర ఎమ్మెల్యేలు, ఇతర రాష్ట్ర స్థాయిప్రజాప్రతినిధులు హాజరు కాలేదు. సుధాకర్బాబు మాట్లాడుతూ ఇంతటి పెద్ద కార్యక్రమానికి ముఖ్య నాయకులు బాలినేని హాజరు కాలేదని, అందుకు అధికారుల తప్పిదమే కారణమంటూ మండిపడ్డారు.దీంతో ఒక్కసారిగా సభలో ఉన్న అందరు ఆలోచనలో పడ్డారు.కార్యక్రమం కు ఒక్క రోజు ముందు ఆహ్వానించారు అందుకే ఆయన రాలేదని ఎమ్మెల్యే వాదన. ఇంతటి పెద్ద కార్యక్రమానికి ఆయన రాకపోవటం చాలా ఇబ్బందికరం అంటూ టీజేఆర్ ఆ వేశంగా అధికారుల వైఖరిని తప్పుబట్టారు. ఇలాంటి విషయాల్లో మంత్రులు కూడా జాగ్రత్తలు వహించాలని కామెంట్స్ చేశారు. 2లో

---

### ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించాలన్నదే

## జగనన్న ఆరోగ్య సురక్షా లక్ష్యం





అగ్ని న్యూస్,గిద్దలూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజల అందరి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడానికే జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టడం జరిగిందని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శుక్రవారం గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని జడ్పీ బాలికల హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్షా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యమే లక్ష్యం గా జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని ప్రారంబించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉచిత వైద్య పరీక్షలు, సినియర్ వైద్యుల నుండి ఉచిత సంప్రదింపులు, ఉచిత మందులు,పౌరులు ఇంటి వద్దనే ఉండి అన్ని వైద్య సేవలను అందించి ప్రతి ఇంటికి 100 శాతం నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. వైద్య పరీక్షల్లో గుర్తించిన 2లో

---

## చంద్రబాబుకు ఎయిమ్స్ లేక ఏఐజీ లో ట్రీట్మెంట్ ఇవ్వాలి

### - టిడిపి పరిశీలకులు శాసనాల డిమాండ్





అగ్ని న్యూస్,నరసరావుపేట: అకారణంగా జైల్లో బంధించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వస్తున్న సమాచారం నేపథ్యంలో తక్షణమే వైద్య చికిత్స నిమిత్తం ఆయన్ను హైదరాబాదులోని ఏఐజి వైద్యశాలలో గాని లేదా ఢిల్లీలోని ఏయిమ్స్ వైద్యశాలకు తరలించాలని టిడిపి రాష్ట్ర పరిశీలకులు, ప్రకాశం జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చంద్రబాబు విడుదల కోరుతూ టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం నరసరావుపేటలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన శాసనాల మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా రాష్ట్రంలో కొన్ని వేల మందికి వృత్తి నైపుణ్యానికి సంబంధించి శిక్షణ ఇచ్చి వారిలో జీవన ప్రమాణాలను పెంపొందిస్తే, మరోవైపు రాష్ట్రప్రభుత్వం అందులో నిధులు గోల్మాల్ జరిగాయని, కుట్రపూరితంగా అక్రమ కేసులు బనాయించి చంద్రబాబును అకారణంగా జైల్లో వేయించిన ముఖ్యమంత్రి జగన్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజు త్వరలోనే వస్తుందని హెచ్చరించారు. స్కిల్ డెవలప్మెంట్ వ్యవహారంలో ఒక్క రూపాయి కూడా అవినీతికి ఆస్కారం లేదని అర్థమైనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తుందని రాష్ట్ర ప్రభుత్వ 2లో

## కేదారేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే దంపతులు

అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని కేతగుడిపి గ్రామం లో వెలసిన శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ కేధారేస్వర స్వామి వారికి రుద్రాభిసేఖం పూజ కార్యక్రమాలు మార్కాపురం మాజీ శాసనసభ్యులు కె.పి కొండారెడ్డి సతీమణి సుబ్బమ్మ,మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి దంపతులు, యువ నాయకులు కుందురు కృష్ణ మోహన్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.

## ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించాలన్నదే జగనన్న ఆరోగ్య సురక్షా లక్ష్యం

ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు సీనియర్ వైద్యులు, ఇతర ఆరోగ్య సిబ్బందితో ప్రతి గ్రామ,వార్డు సచివాలయంలో ముందుగా షెడ్యూల్ చేయబడిన వేదికలలో ఒక రోజు వైద్య క్యాంపులు నిర్వహించబడతాయన్నారు. ఈ క్యాంపుల్లో ప్రజలకు అవసరమైన మందులను ఉచితంగా అందించడంతో పాటు అవసరమైతే తదుపరి నిరంతర చికిత్స కోసం విజయవాడ, హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు తదితరుల ప్రాంతాల పరిధిలోని సీనియర్ వైద్యులకు సిఫార్సులు కూడా చేయడం జరుగుతుందన్నారు. 14 రోజుల ముందు, ప్రత్యేకంగా శిక్షణ పొందిన సహాయక నర్సు,ఎఎన్ఎం ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఇంటింటికీ వెళ్లి డయాగ్నొస్టిక్ హెల్త్ స్క్రీనింగ్ నిర్వహిస్తారన్నారు.అంతే కాకుండాకొన్ని పరీక్షలను ర్యాపిడ్ టెస్ట్ లు అక్కడికక్కడ నిర్వహిస్తారన్నారు. బీపీ, షుగర్, హేమోగ్లోబిన్,మూత్ర,మలేరియా, డెంగు, చార్కోల్ టెస్ట్ పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. వైద్య సిబ్బందితో సహానలు గురు వైద్యులు ప్రతి గ్రామ,వార్డు సచివాలయంలో ముందుగా షెడ్యూల్ చేయబడిన వేదిక వద్ద ఒక రోజు శిబిరాన్ని నిర్వహిస్తారన్నారు. ఈ శిబిరంలో ఇసిజి మెషిన్లు, అదనపు పరిక్షలు, ఇతర చికిత్సలతో సహా వైద్య సదుపాయాలు ఉంటాయన్నారు. రోగులకు సూచించిన మందులను అక్కడికక్కడే ఉచితంగా అందజేస్తారన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని 65 వేల మంది వైద్యులు, మరియు వైద్య సిబ్బంది ని నియమించడం జరిగిందన్నారు. నియోజకవర్గ పరిధిలోని 20 వైద్యశాలల్లో కూడా పూర్తిగా వైద్యులు, వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా వైద్య పరీక్షలు చేయించున్నారు. సకల వసతులతో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నా కోరారు. పలువురు వైద్య సిబ్బంది, పలు శాఖల అధికారులు, వాలంటీర్ లు, గృహ సారదులు, సచివాలయ కన్వీనర్ లు, అందరి భాగస్వామ్యం తోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముందుగా పలువురువైసీపీ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య,వైస్ చైర్మన్లు ఆర్డీ రామకృష్ణ, దీపికా,నగర పంచాయతీ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు, వైద్య సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహ సారదులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కాకరేపుతున్న బాలినేని వ్యవహారం

తప్పు అధికారులదే అయినా బాలినేనికి తన తరపునే కాక శివప్రసాద్‌రెడ్డి తరపున క్షమాపణలు చెబుతున్నట్లుప్రకటించి రాజకీయాన్ని మరింత వేడి పుట్టించారు. సభలో బహిరంగంగా సుధాకర్ బాబు చేసిన వ్యాఖ్యానాలతో అధికారులు రాజకీయంగా నేతలు చూసుకోవాల్సిన విషయంలో తమను బలిపశువులను చేసే ప్రయత్నం చేశారని కలత చెందినట్లు తెలుస్తోంది. 'ప్రొటోకాల్ ప్రకారం నడుచుకోకుంటే ఎదురయ్యే సమస్య ఎంటో తెలుసు. అలాగని బాలినేని వస్తే అవసరమైన గౌరవం ఇచ్చేవారం. అం దుకు స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు రాజకీయంగా బాలినేనిని ఆహ్వానించాలి కదా.. అది చేయకుండా తామేదో తప్పు చేశా మంటూ సుధాకర్‌బాబు మాట్లాడటం సమంజసం కాదని కొందరు అధికారులతోపాటు ఉద్యోగవర్గాల వారు అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం బాలినేని ఎందుకు హాజరు కాకపోయినప్పటికీ తనకు సరైన గౌరవం ఇచ్చి పిలవలేదన్న ఆలోచనలో ఉన్నట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. ఆ సమాచారం అందినందువలనే సుధాక ర్‌బాబు క్షమాపణ చెప్పినట్లు భావిస్తున్నారు. అయితే ఈ విషయం ఇంతటితో ఆగిపోతుందా, మరో మలుపు తిరుగుతుందా, వైసీపీలో మరో వివాదంకు కారణమవుతుందా అనే దానిపై జిల్లాలో చర్చ సాగుతుంది.

## చంద్రబాబుకు ఎయిమ్స్ లేక ఏఐజీ లో ట్రీట్మెంట్ ఇవ్వాలి

వైఖరిని తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు గత 33 రోజులుగా జైల్లో ఉన్నారని,ఆయనకు సౌకర్యాలు అందించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని విమర్శించారు. 14 సంవత్సరాలపాటు ఉమ్మడి రాష్ట్రానికి, ఐదు సంవత్సరాలపాటు ఏపీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మరో 15 సంవత్సరాలపాటు ప్రతిపక్ష నాయకుడిగా రాష్ట్ర ప్రజలకు, ఎన్డిఏ, యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్లు గా అటు దేశ ప్రజలకు విశిష్ట సేవలు అందించిన చంద్రబాబు అరెస్టు పట్ల యావత్తు సమాజం తీవ్ర ఆందోళన చెందుతుందని అన్నారు. 74 సంవత్సరాల వయసులో కూడా రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం తపించి పోరాటం చేస్తున్న చంద్రబాబుకు అనారోగ్య సమస్యలు ఏమైనా తలెత్తితే అందుకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా నైతిక బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. చంద్రబాబును విడుదల చేయాలని కోరుతూ కులాలకు, మతాలకు, పార్టీలకు,వర్గాలకు రహితంగా అన్ని వర్గాల ప్రజలు రోడ్డు పైకి వచ్చి పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి జగన్ ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులను అక్రమంగా అరెస్టులు చేసి తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని, అయితే ఈ కుట్రలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల వైసిపి ప్రభుత్వం అవలంబించిన విధానాల ఫలితంగా ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని, దీంతో విసుగెత్తి పోయారని అన్నారు.వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి ఘన విజయం సాధించడం ఖాయమని, తిరిగి ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కానున్నారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం ధీమా వ్యక్తం చేశారు.












## రెడ్డి సంక్షేమ సంఘం నేత గుంటక జన్మదిన సందర్భంగా దుప్పట్లు పంపిణీ

అగ్ని న్యూస్,మార్కాపురం: రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో రెడ్డి సంఘం స్థాపించిన ఈ ఐదేళ్లలో పేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ప్రజల,పెద్దల ఆదరభిమానాలు పొందుతూ మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి జన్మదిన వేడుకల ఘనంగా జరిగాయి. పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి పేదలకుదుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పేదవారికి దుప్పట్లు పంచడం జరిగింది. ఇలాగే ప్రతి ఒక్కరు వాళ్ళు ఏదైనా శుభకార్యము బర్త్డే కానీ మ్యారేజ్ డే కానీ ఇలాంటికార్యక్రమాలకు పార్టీలకు ఖర్చు పెట్టకుండా ఎంత ఎంతో కొంత పేదవారికి సాయం చేస్తే బాగుంటుందని నా యొక్క అభిప్రాయం దయచేసి అందరూ అలాగా ఆలోచించవలసిందిగా మరి మరి కోరుకుంటున్నాను. తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం,స్వతంత్రం కోసం పోరాడి వీర మరణంపొందిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం, నిరుపేద రెడ్డి బాలికలకు హాస్టల్ వసతి గృహము ,రెడ్డి భవనము ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్ణ వెంకట నరసింహారెడ్డి, బట్టగిరి శివారెడ్డి, జీవి నారాయణ రెడ్డి, కుందూరు రమణారెడ్డి, గుంటక భాస్కర్ రెడ్డి, చిట్టి రెడ్డి నరసింహారెడ్డి, తిరుమలరెడ్డి వెంకటరామిరెడ్డి ,వెన్న వెంకట్ రెడ్డి, కందుల లక్ష్మిరెడ్డి, రావి చెంచిరెడ్డి, గొలమారి కాశిరెడ్డి, వల్లపు రెడ్డి నిఖిలేశ్వర్ రెడ్డి ఆర్ వి సుబ్బారెడ్డి , గోరంట్ల చిన్న వెంకటరెడ్డి,సంఘసభ్యులు,రెడ్డిసోదరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయిన నందిని



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రం తర్లుపాడు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న బాలేబోయిన నందిని అండర్ 17 బేస్ బాల్ పోటీలకు ఎంపికైందని ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్ తెలిపారు. బుధవారం గవర్నమెంట్ ఉన్నత పాఠశాల చీమకుర్తి లో జరిగిన జిల్లాస్థాయి బేస్ బాల్ సెలక్షన్స్ లో నందిని ప్రకాశం జిల్లాకు ఎంపికై రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది నందిని నీ అభినందించారు. అదేవిధంగా విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు కృషి చేస్తున్న పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ నాయుడును కూడా అభినందించారు.

## ఎస్జీఎఫ్ క్రీడల్లో జడ్పీ బాలుర విద్యార్థుల ప్రతిభ



అగ్ని న్యూస్, మార్కాపురం: ఎస్జీఎఫ్ క్రీడలలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపించారు. సెప్టెంబర్ 27 వ తేదీ నుండి అక్టోబర్ 12 వరకు జరిగిన జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ ఆటల పోటీలలో 200 మీటర్ల పరుగుపందెం,5 కిలోమీటర్ల నడక ,టేబుల్ టెన్నిస్,రగ్బీ నందు బి.మణికంఠ, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, నందు యన్ రాజు.. వై.విలియం కెల్లీ కింగ్ షాట్ ఫుట్ , టేబుల్ టెన్నిస్,వెయిట్ లిఫ్టింగ్ లలో..టి సంతోష్ కుమార్ కబడ్డీ,రగ్బీ లలో., కె.శ్రీనివాసులు కబడ్డీ లో..ఠాగూర్ బాబు జి. విన్ని జయంత్.. వై.జామ్ సుశాంత్ జి.సుశాంత్ రెడ్డి ,వై. వెంకట నారాయణ క్రికెట్ లో జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయినట్లు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు...అటలలో ప్రతిభ చాపిన విద్యార్థులను, వారికి తర్ఫీదు ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పీడీ సోమశేఖర రెడ్డి జాహ్నవిప్రియ, ,శ్యామ్ శుభాకర్, రమేష్ రెడ్డి ,కృష్ణారెడ్డి ,కృష్ణగౌడ్ తదితర ఉపాధ్యాయులు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.




## రైతులు పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - కేతగుడిపి సర్పంచ్ డి. పెద్ద మస్తాన్

అగ్ని న్యూస్,తర్లుపాడు:మండలంలోని కేతగుడిపి సచివాలయ పరిధిలోని బుడ్డపల్లి గ్రామంలో సర్పంచ్ డి. పెద్ద మస్తాన్ ఆధ్వర్యంలో రిలయన్స్ ఫౌండేషన్,ఎఫెర్ట్ తరపున పశుసంవర్ధక శాఖ వారిచే ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ద మస్తాన్ మాట్లాడుతూ పశువులే జీవనాధారంగా ఉన్న పాడి రైతులు, సకాలంలో పశువుల గర్భకోష వ్యాధులకు చికిత్స చేయించుకోవాలని, పశువులన్నింటికీ ఉచిత వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ వైద్య శిబిరంలో గేదెలకు, ఆవులకు టీకాలు వేసి, జీర్ణకోశ వ్యాధుల సంక్రమించకుండా దగ్గరుండి నట్టలు ముందు పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్క రైతు వినియోగించు కోవాలని కోరారు. అనంతరం పశువైద్య అధికారిణి సౌజన్య మాట్లాడుతూ పశువులకి, గొర్రెలకు, మేకలకు, ఆవులకు, గేదెలకు సంక్రమించే వ్యాధుల గురించి, వాటి నివారణ గూర్చి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఏ.హెచ్.ఏ భార్గవి, ఎఫెక్ట్ సంస్థ ప్రతినిధి జి.వి.నారాయణరెడ్డి, గ్రామంలోని పశుపోషకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## స్కేటింగ్ పోటీలలో రాక్వెల్ విద్యార్థుల ప్రతిభ



అగ్ని న్యూస్,మార్కాపురం: ఈనెల 13వ తేదీన రాక్వెల్ పబ్లిక్ స్కూల్ నందు జిల్లా స్థాయి రూలర్ స్కేటింగ్ పోటీలు నిర్వహించబడ్డాయి . వివిధ మండలాల నుంచి 120 మంది బాలబాలికలు ఈ పోటీలో పాల్గొన్నారు. రాక్వెల్ పబ్లిక్ స్కూల్ నుండి 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లొ రాక్వెల్ స్కూల్ ప్రిన్సిపల్ సందీప్ చక్రవర్తి, జిల్లా స్థాయి రూలర్ స్కేటింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్,సెక్రటరీ కిషోర్, ట్రెజరర్ కిరణ్,టెక్నికల్ ఆఫీసర్ రామకృష్ణ పాల్గొన్నారు .ఈ పోటీలను రాక్వెల్ స్కూల్ ప్రిన్సిపల్ సందీప్ చక్రవర్తి ప్రారంభించారు.ఈ పోటీలో రాక్వెల్ స్కూల్ విద్యార్థులు గోల్డ్ మెడల్స్ 11 సాధించి తమ ప్రతిభను చాటారు.ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు రాక్వెల్ స్కూల్ డైరెక్టర్స్ వెన్న నాగార్జున రెడ్డి, సింధుజ, ప్రిన్సిపల్ సందీప్ చక్రవర్తి అభినందనలు తెలియజేశారు.విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాతినిధ్యాన్ని కల్పించి విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందింప చేయడానికి రాక్వెల్ స్కూల్ యాజమాన్యం కృషి చేస్తుందని రాక్వెల్ స్కూల్ డైరెక్టర్స్ తెలియజేశారు.

## వందల కోట్లు దోచుకున్న గజదొంగ సజ్జల



**- బీజేపీ తీవ్ర విమర్శలు**

అగ్ని న్యూస్, మార్కాపురం: రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి రాష్ట్రంలోని లిక్కర్ మాఫియాపై సిబిఐ విచారణ చేయమని అమిత్ షా కు ఫిర్యాదు చేయగా వారి పై వైసిపి నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మార్కాపురం ప్రెస్ క్లబ్ లో బీజేపీ నేతలు ప్రెస్మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పీవీకృష్ణారావు మాట్లాడుతూ వందల కోట్లు దోచుకున్న గజదొంగ సజ్జల రామకృష్ణారెడ్డి అని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్ ముఖ్య సలహాదారుడిగా చలామణి అవుతున్న సజ్జల రామకృష్ణారెడ్డికి, మా అధ్యక్షురాలు పురందేశ్వరిని విమర్శించే స్థాయా అంటూ మండిపడ్డారు.వైసిపి నేతలకు పదవులు ఇప్పిస్తామని వందల కోట్లు దోచుకున్న దొంగ సజ్జల అని వ్యాఖ్యానించారు.నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో మాట నిలబెట్టుకొని మంత్రి అంబటి రాంబాబు నీవు కూడా మాట్లాడితే ఎలా అంటూ వ్యాఖ్యానించారు.గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకుంటున్నారంటే లిక్కర్ విషయంలో అవినీతి చేసినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు. పురందేశ్వరికి, వైసిపి నేతలు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.విలేకరుల సమావేశం లో బొంతల కృష్ణ, కంభం వెంకట రమణ, చిన్నయ్య, మద్దెల లక్ష్మీ, జివి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పేదల ఆరోగ్యానికి సీఎం జగన్ అభయం

అగ్ని న్యూస్,పెద్దారవీడు :జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదల ఆరోగ్యానికి సీఎం జగన్మోహన్ రెడ్డి భరోసా కల్పిస్తున్నారని తంగిరాలపల్లె సర్పంచి తోకల నాగమల్లేశ్వరి ఆవులయ్య యాదవ్ అన్నారు. మండలంలోని తంగిరాలపల్లి గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును సర్పంచి నాగమల్లీశ్వరి మండల బీసీ సెల్ లు అధ్యక్షులు తోకల ఆవులయ్య యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి సీఎం జగన్ మోహన్ రెడ్డి భరోసా కల్పిస్తున్నారని,పేద వారందరికీ కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారని డాక్టర్లను,వైద్య సిబ్బందిని, అభినందించారు.టెస్టులు మందులు పరిశీలించారు.సీఎం జగన్మోహన్ రెడ్డి పేదలకు ఇంటి వద్ద వైద్యం అందిస్తున్నారని,కంటి సమస్య ఉన్నవారికి వైద్యుల వద్దకు తీసుకెళ్లి వైద్య సలహాలు అందించారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా సురక్షంగా ఉండేందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రతి పేదగడపలో జగనన్న ఆరోగ్య సురక్ష 14టెస్టులు 172 మందులు,ద్వారా ప్రతి ఒక్కరికి కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందిస్తున్నారని ఇదే వైద్యం ప్రైవేటు హాస్పిటల్ కు వెళ్తే 2000 అయ్యే ఖర్చును,నేడు ఇంటిముందే ఉచితంగా చేయడం సీఎం జగన్మోహన్ రెడ్డికి పేదలపై ఉన్న అభిమానం ఇట్టె తెలిసిపోతుందని అన్నారు.ప్రతి ఒక్కరు మెడికల్ క్యాంపులో పాల్గొని,మందులు టెస్టులు చేయించుకుని చిరునవ్వుతో ఇంటికి వెళుతున్నారని ప్రతి ఒక్కరు ఆరోగ్యంతో పాటు చిరునవ్వులు చిందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ నాయకులు తోకల ఆవులయ్య యాదవ్, ఈఓపిఆర్డీ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,ఎంఎల్ హెచ్పీ లు,ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు,గ్రామ ప్రజలు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దూదేకుల వారికి చట్టసభలో స్థానం కల్పించాలి

**- రాష్ట్ర యూత్ అధ్యక్షులు డి. పెద్ద మస్తాన్**

అగ్ని న్యూస్, మార్కాపురం: జాతి ఉనికి కోసం,చట్టసభల్లో స్థానం కోసం దశాబ్దాలపాటు దూదేకులు అహర్నిశలు అలుపెరుగని పోరాటం చేస్తూనే ఉన్నారని, నూర్ భాషా ( దూదేకుల) సంఘం రాష్ట్ర యువత అధ్యక్షులు డి.పెద్ద మస్తాన్ పేర్కొన్నారు.పట్టణంలోని న్యూ హోలండ్ ట్రాక్టర్ షోరూమ్ నందు చలో గుంటూరు,దూదేకుల సింహగర్జన బ్రోచర్ను శుక్రవారం దూదేకుల ముస్లింనాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఇంతవరకు ఏ రాజకీయ పార్టీ దూదేకుల కులస్తులను చట్టసభల్లో స్థానం కల్పించేందుకు ప్రయత్నం చేయలేదన్నారు.రాష్ట్రంలో దాదాపు 25 లక్షలు జనాభా ఉన్నటువంటి దూదేకులు,కేవలం ఓటు బ్యాంకు గానే పరిగణించబడుతుంది తప్ప, రాజ్యాంగబద్ధమైన అవకాశాలు లభించడం లేదన్నారు.మా చిరకాల వాంఛ చట్టం సభల్లో కూర్చోవడం, చట్టాలలో భాగస్వాములు కావడమని,దానికోసం అహర్నిశలు అలుపెరుగని ఉద్యమాలు చేస్తూనే ఉన్నామన్నారు.అందులో భాగంగానే మేమంతా కలిసి,ఈ నెల 29వ తేదీన గుంటూరులో దూదేకుల సింహ గర్జన పేరుతో బహిరంగ సభని నిర్వహించబోతున్నామన్నారు.
ఈ బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షల సంఖ్యలో దూదేకుల సోదరులు హాజరై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మీడియా ద్వారా విన్నవించుకుంటున్నానన్నారు. అలాగే ప్రకాశం జిల్లాలో ఉన్నటువంటి దూదేకుల కులస్తులందరూ విధిగా ఈ బహిరంగ సభ హాజరై మన సత్తా చాటాలన్నారు. రాష్ట్ర యువజన నాయకుడి గా అన్ని జిల్లాల్లో ఉన్నటువంటి యువతని ఇప్పటికే సమాయత్తం చేయడం, చైతన్య పరచడం జరిగిందన్నారు.అలాగే నేను ఉన్నటువంటి మార్కాపురం డివిజన్లో పూర్తిస్థాయిలో దూదేకులను సమీకరించి 29న జరుగుతున్నటువంటి దూదేకుల సింహ గర్జనను విజయవంతం చేయడానికి, శక్తి వంచన లేకుండా ప్రయత్నం చేస్తున్నానని తెలియజేశారు.ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు స్పందించి, ఆలోచించేసి దూదేకులకు చట్టసభల్లో అవకాశం కల్పించాలని,లేని పక్షంలో మా పోరాటాన్ని దశలవారీగా ఉధృతం చేస్తామని రాష్ట్ర యూత్ అధ్యక్షులు డి.పి. మస్తాన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ డి. నాగూర్ మీరావలి,రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్. ఆదాం సాహెబ్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు దూదేకుల పెద్ద మస్తాన్, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ ఖాసిం పీరా, మార్కాపురం 18, 23 వార్డుల కౌన్సిలర్లు డి. కరిముల్లా, డి. ప్రసాద్, మార్కాపురం డివిజన్ నూరు భాష (దూదేకుల) సంఘం నాయకులు షేక్. మమ్మద్ అలీ, దరిమడుగు. కాసిం పీరా, డి. బాబా సాహెబ్, ఖాజి, గొబ్బూరు. సప్తగిరి, సుంకేసుల. నాసర్, గార్లదిన్నె. ఖాసీం, డి. ఖాదర్, దూదేకుల యూత్ కమిటీ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ వినియోగదారులకు అవగాహన అవసరం
### - డాక్టర్ బత్తుల సంజీవ రాయుడు(ట్రాయ్ కాగ్ మెంబర్)




అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో పిఎస్ఎస్ ఎడ్యుకేషన్ సొసైటీ(ఎర్రగుడూరు) ఆధ్వర్యంలో టెలికం సేవల గురించి అవగాహన సదస్సును ట్రాయ్ కాగ్ మెంబర్ డాక్టర్ బత్తుల సంజీవరాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అవగాహన కల్పిస్తూ, టెలికం సేవల యొక్క వినియోగదారుల ప్రయోజనాలను సంరక్షించడం అనేది,భారత టెలికం నియంత్రణ ప్రాధికార సంస్థ ట్రాయ్ ప్రధాన బాధ్యతల్లో ఒకటి అని అన్నారు. దీనిని నెరవేర్చడం కోసం ట్రాయ్ నియమిత కాలానుసారంగా వివిధ వినియోగదారుల ఆధారిత అంశాలపై నిబంధనలు, ఆదేశాలు, ఉత్తర్వులను జారీ చేస్తుందని అన్నారు.ట్రాయ్ ద్వారా తీసుకోబడిన వివిధ రకాల చర్యలపై వినియోగదారులు, వినియోగదారుల సంస్థలు అవగతం చేస్తున్నాయని తెలిపారు. మొబైల్ కనెక్షన్ వాడకం గురించి ప్రీపెయిడ్, పోస్ట్ పెయిడ్ గురించి పరిష్కారము, సేవల నాణ్యత, పర్యవేక్షణ బిల్డింగ్ చేయు విధానము, పోర్టబులిటీ పెల్లి కమ్యూనికేషన్, టారిఫ్ పెరుగుదల నుండి వినియోగదారుల రక్షణ విలువ ఆధారిత సేవల నుండి డియాక్టివేషన్ మొదలగు విషయాల గురించి సెల్ వినియోగదారులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధిపతి వరలక్ష్మి, బిఎస్ఎన్ఎల్ అధికారి రంగారెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి,కమ్యూనిటీ లీడర్ వెంకటరత్నం, కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సచివాలయానికి తాళం వేసిన యజమాని
### - 3 సంవత్సరాల నుంచి అద్దె కట్టని వైనం

అగ్ని న్యూస్, కొనకనమిట్ల: సచివాలయానికి అద్దె 3 సంవత్సరాలుగా ఇవ్వడం లేదని యజమాని తాళం వేసిన ఘటన శుక్రవారం మార్కాపురం నియోజకవర్గం లో చోటు చేసుకుంది. నియోజకవర్గంలోని కొనకనమిట్ల మండల కేంద్రము లోని సచివాలయం ప్రారంభం నుంచి అద్దె భవనంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. అయితే మూడేళ్లుగా అద్దె చెల్లించడం లేదని యజమాని తిరుపతిరెడ్డి పలు సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాడు.ఐనా ఫలితం లేదని ఆయన చెబుతున్నాడు. ఇక చేసేదేమీ లేక ఉదయం సిబ్బంది వచ్చే సమయానికి గదికి తాళం వేశాడు. దీంతో చేసేదేమీ లేక సిబ్బంది బయట కూర్చున్నారు. కొంత సేపు తర్వాత సిబ్బందంతా మండల పరిషత్ కార్యాలయానికి వెళ్ళారు. మూడేళ్లు అద్దె ఇవ్వకపోతే తమ పరిస్థితి ఎంటని యజమాని తెలిపాడు. నెలకు 9 వేల చొప్పున అద్దెకు ఇస్తే అదిగో ఇదిగో అని సాకులు చెబుతున్నారే తప్పా డబ్బులు మాత్రం ఇవ్వడం లేదన్నారు. త్వరలో అద్దె చెల్లించేందుకు చర్యలు తీసుకునేలా చూస్తానని ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి హామీ ఇవ్వడంతో మధ్యాహ్నం యజమాని తిరుపతిరెడ్డి తాళాలు తీశారు.

# కన్నవారి ఆకాంక్షను తీర్చిన తనయుడు
### - ఊరి దాహం తీర్చిన రియల్ హీరో..లండన్ కోటి




అగ్ని న్యూస్, పెద్దారవీడు: డబ్బులు సంపాదించడం ఒక ఎత్తు అయితే... సంపాదించిన దానిలో ఎంతో కొంత పదిమందికి సేవ చేసి వారి హృదయాలలో సుస్థిర స్థానాన్ని దక్కించుకోవడం మరొక ఎత్తు.ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ రియల్ హీరోగా నిలుస్తున్న రావిక్రింది సత్యవతి రామ సుబ్బారావు దంపతుల కుమారుడు రావికింది కోటేశ్వరరావు(లండన్ కోటి) మరో మంచి కార్యక్రమం చేసి ప్రజల ప్రశంసలు పొందుతున్నారు. ఏళ్లుగా నీటి సమస్యతో బాధపడుతున్న గ్రామానికి మేలు చేశారు. వందలాది మంది ప్రజల దాహార్తి తీర్చారు. ట్యాంకర్ల బిల్లులు రాకపోవడంతో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోని సమస్యను లండన్ కోటి పరిష్కరించడంతో ఆ గ్రామస్తులు కృతజ్ఞతలు చెబుతున్నారు.బద్విడు పంచాయతీలోని ప్రగళ్ళ పాడు, బద్వేడు గ్రామంలో తాగునీటి సమస్యతీవ్రంగా ఉంది. నీటి కోసం కొన్ని కిలోమీటర్లు వెళ్తున్నామని.. తమ గ్రామానికి సహాయం చేయాలని ఆ గ్రామస్తులు రావిక్రింది కోటేశ్వరరావు తల్లి సత్యవతి కి తెలియజేశారు.అధికారులు,ప్రజాప్రతినిధులను అడిగినా స్పందన లేకపోవడంతోమిమ్మల్ని సంప్రదిస్తున్నామని ఆ గ్రామస్తులు చెప్పడంతో,ఆమె స్పందించి వెంటనే కుమారుడు కి విషయం చేరవేసింది. వెంటనే స్పందించిన ఆయన గ్రామంలో తన వ్యవసాయ భూమి లోని బోర్ ద్వారా నీటి వసతి కల్పించారు.గత సంవత్సరం నుండి ట్యాంకర్ల ద్వారా గ్రామస్తుల తాగునీటి పరిష్కరిస్తున్నారు. దీంతో ప్రగళ్ళ పాడు, బద్వేడు గ్రామస్తులందరూ ఆయనకు కృతజ్ఞతలు చెబుతున్నారు.ట్యాంకర్ల ద్వారా నీటిని గ్రామస్తులకు సరఫరా చేసే వీడియోను ట్విటర్లో ఆయనకు షేర్ చేశారు.బోర్ ద్వారా నీటిని గ్రామస్తులుకు సరఫరా చేస్తుంటే వారి ఆనందం చూసి తన మనసుకు హత్తుకుందని లండన్ కోటి అగ్ని ప్రతినిధితో అన్నారు.త్వరలో ఆ గ్రామంలో నీళ్ల సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రస్తుతం వ్యాపార పనులలో బిజీగా ఉండడంతో రాలేకపోయాను అన్నారు.ఇవే కాకుండా ఆయన ప్రతి సంవత్సరం తన జన్మదిన వేడుకలు సందర్భంగా, తండ్రి రావిక్రింది రామ సుబ్బారావు సంవత్సరికం అలాగే కంపెనీ యానివర్సరీ సందర్భంగా స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ అనాధ పిల్లల అవసరాలకు ఆటోను బహుకరించారు.రాజస్థాన్ ప్రాంతంలో కొన్ని ఊర్లను దత్తత తీసుకున్నారు.అంతే కాకుండా ఈ ప్రాంతంలో ఎందరో నిరుపేదలకు తన వంతు సహాయం చేసిమనసున్న వారుగా గుర్తింపు పొందారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరం నుండి మా పంచాయతీలోని ప్రజల నీటి కష్టాలు చూడలేక వారి తల్లి సత్యవతి కోరిక మేరకు తండ్రి రావిక్రింది రామ సుబ్బారావు జ్ఞాపకార్థం మాకు నీటిని సరఫరా చేస్తున్న రావిక్రింది కోటేశ్వరరావు, వారి తల్లికి మా పంచాయతీ ప్రజలు రుణపడి ఉంటారని గ్రామ సర్పంచ్ కంచర్ల సుబ్బయ్య, వైసిపి నాయకులు కంచర్ల కేశయ్య, మూడమంచు వెంకట కొండయ్య తెలిపారు.కోటి దాతృత్వం వెలకట్టలేనిది అని జనం వేనోళ్ళ కీర్తించారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
14 శనివారం,అక్టోబర్ 2023

## ముఖ్యమంత్రి అరాచకాలను ప్రజలకు వివరించాలి



### - మాజీ ఎమ్మెల్యే ముత్తుముల

అగ్ని న్యూస్, కంభం: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న ఆరాచక పాలనను గురించి ప్రజలకు వివరించాలని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కంభం పట్టణం, కందులాపురం సెంటర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు తోట శ్రీను అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన మండల కార్యకర్తల సమావేశంలో ముత్తుముల ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా ముత్తుముల మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్ళ వైసీపీ పాలనలో ఒక్క అభివృద్ధి కూడా చేయటం చేతకాని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన చంద్రబాబు ని ఎటువంటి ఆధారాలు లేని స్కిల్ డెవలప్మెంట్ కేసులో బాబు ని జైలులో పెట్టి జగన్ తన శాడీజం చూపిస్తున్నారని, జగన్ శాడీజాన్ని అరాచకాలను, "బాబుతో నేను" కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రజలకు వివరించాలని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గోన్నారు.



## చంద్రబాబు పై జగన్ సర్కారు కుట్రలు చేస్తుంది

అగ్ని న్యూస్, మార్కాపురం: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉంచడం, జైల్లో చంద్రబాబు కి కనీస వసతులు కల్పించడం లేదని, దాదాపు ఈ 34 రోజుల్లో ఐదు కిలోల బరువు తగ్గారని, స్కిన్ ఎలర్జీ వచ్చిందని,కనీస వైద్య సదుపాయం కూడా కల్పించడం లేదని టిడిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం వారు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వంకు సద్బుద్ధి ప్రసాదించాలని మార్కాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు మార్కాపురం పట్టణంలోని రథం బజార్ లో ఉన్న వినాయకమయ్య స్వామి టెంపుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం ర్యాలీగా వెళ్లి గాంధీ పార్కులో ఉన్న భారత జాతిపిత, పూజ్యులు మహాత్మా గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం బాబుతో నేను ఇంటింటి ప్రచార కార్యక్రమం మార్కాపురం పట్టణంలోని 4 వ వార్డులో తెలుగుదేశం నాయకులు ఇంటింటికి తిరుగుతూ బాబుతో నేను కరపత్రాలు పంచుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ప్రతి ఇంటికి వివరిస్తూ 92612 92612 ఫోన్ నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించారు. ఈ కార్యక్రమంలో పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు,పట్టణ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు,తెలుగు మహిళలు, నాలుగో వార్డ్ తెలుగుదేశం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రజలకు అండాదండ జగన్ అన్న

### - మంత్రి సురేష్

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: గత ప్రభుత్వాలు ఒక లెక్క.., ప్రస్తుత జగనన్న ప్రభుత్వం మరో లెక్క.., రాష్ట్ర ప్రజలకు అండదండ వారిని అభివృద్ధి చేసే ఏకైక నాయకుడు జగనన్న మాత్రమే అది వైఎస్ఆర్సిపి కి వ రాత్రమే సాధ్యమని పురపాలక శాఖ మంత్రి సురేష్ అన్నారు. మండలంలోని గడ్డమీద పల్లె గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి హాజరైన మంత్రికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది గ్రామస్తులు మేళతాళలు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి ఆహ్వానం పలికారు ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ఏకైక నాయకుడు జగనన్న మాత్రమే అన్నారు. మన ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాలుగా పేదరిక నిర్మూలనకు పార్టీలు కులమతాలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిసంక్షేమ పథకాన్ని అర్హులకు అందజేస్తున్న ఘనత మన ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో చివరికి పెన్షన్ కావాలన్నా జన్మభూమి కమిటీల ఆమోదం తప్పనిసరి అని కానీ మన ప్రభుత్వంలో మాత్రం అర్హులై వుంటే చాలు మేయర్గా సంక్షేమ పథకాలు వారి గృహాలకు చేరుతున్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి నాలుగు సంవత్సరాలు గడిచినా కూడా నాయకులు వారి గృహాలను సందర్శిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ అక్కడికక్కడే సమస్యలు పరిష్కార మార్గం చూపుతున్న ఏకైక ప్రభుత్వం వైయస్ఆర్సీపీ మాత్రమే అన్నారు. గతంలో నాయకులు ప్రభుత్వాలు ఈరోజు మాకు గడిస్తే చాలు మరో రోజుతో మాకు సంబంధం లేదు అన్న రీతిలో ప్రవర్తించి పరిపాలన కొనసాగించాలని అందుకే వారిని వారి గృహాలకు పరిమితం చేశారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక నాయకుడు జైలులో కనీసం ప్రతిపక్ష హొదా లేకుండా రాజకీయంలో నిలకడ లేకుండా ప్రయత్నిస్తున్న మరో నాయకుడు రానున్న రోజులలో మభ్య పెట్టడానికి మరో మారు కృషి చేస్తున్నారు అన్నారు. రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి చేసే నాయకుడు ఎవరు పరిష్కరించే నాయకుడు ఎవరు ఇప్పటికే ప్రజలు గ్రహించారన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ కర్మను అనుభవిస్తున్న ఒక నాయకుడు జైలులో ఊచలు లెక్కిస్తూ నాకిదే చివర అవకాశం అంటున్నారని సమస్యల గురించి తెలియని ప్రజలపై అవగాహన లేని ఆయన పుత్ర రత్నం మేకపోతు గాంబిర్యాన్ని ప్రదర్శిస్తున్నారని తప్పు చేసిన ప్రతి ఒక్కరికి ఆరాధనలు తప్పవని ఆయన అన్నారు. రాజధాని కుంభకోణంలో ఇన్నర్ రింగ్ రోడ్డులో సైతం చినబాబు పెదబాబులతో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు ప్రముఖులు రానున్న రోజులలో కర్మను అనుభవించవలసిన దుస్థితి నెలకొంటుందన్నారు. రాజధానిలో అమాయకులైన రైతులను మోసం చేసిన అగ్రవర్ణాలకు చెందిన నాయకులు రానున్న రోజులలో ప్రజలకు సమాధానం చెప్పవలసిన పరిస్థితి నెలకొంటుంది అన్నారు. నాయకుడు అనే వారు పలువురికి ఆదర్శంగా నిలవాలని అలా కాక ధనార్జన ధ్యేయంగా ఒకవైపు అమాయకపు ఎస్సీ ఎస్టీ బీసీ రైతాంగాన్ని మోసం చేయడమే కాక వారి ఉసురు పోసుకొని నేడు కర్మను అనుభవిస్తున్నారన్నారు. మరో నాయకుడు మాత్రం నేను పార్టీ పెట్టాను అవినీతికి పాల్పడిన వారికి మద్దతు తెలియజేస్తాను వారికి మన మద్దతు తెలియజేద్దామంటూ ప్రపంచ రాజకీయ చరిత్రలో ఇటువంటి నాయకుడిని ఏనాడు ప్రజలు మరువరు అని మంత్రి సురేష్ అన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయన నాకు ఇదే చివరి ఛాన్స్ అంటుంటే నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ అవినీతికి పాల్పడుతున్న వారికి మద్దతు తెలుపుతున్న నాయకుడు వారి సైనికులకుతెలియజేస్తుంటే ప్రజా రంజక పాలనను ఇతర రాష్ట్రాలకు సైతం తెలియజేస్తూ పలు రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా నిలిచిన జగనన్న మాత్రం నేను మేలు చేస్తేనే నాకు మన ప్రభుత్వాన్ని ఆదరించాలని తెలియజేస్తున్నారు అన్నారు. రానున్న ఎన్నికలలో మరోమారు జగనన్న ప్రభుత్వం అధికార పీఠం చేపట్టడం ఖాయమని ఈ సందర్భంగా మంత్రి సురేష్ తెలిపారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పుర్తి చిన్న ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఒంగోలు మూర్తి రెడ్డి , ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, సర్పంచ్ రామవత్ అరుణబాయి, వీరభద్రపురం సర్పంచ్ ఆశీర్వాదం,స్థానిక నాయకులు శేషు ,మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)